


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 07 నవంబర్ 2025


## యాంటీ ర్యాగింగ్ పై
## మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన: టౌన్ ఏసీపీ

-ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు






**ఖమ్మం (సూర్య బ్యూరో):** పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన

2లో

## సిపిఐ పోరాట ఫలితంగా
# ప్యాచ్ రోడ్డు ఏర్పాటు

– అభినందనలు తెలిపిన వాహనదారులు, ప్రజలు





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల ఖమ్మం- సూర్యాపేటరాష్ట్రీయ రహదారిపై పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వాహనాలు అందులో పడి గుల్ల అవుతుండడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజాపక్షం దినపత్రికలో సెప్టెంబర్ 29న ప్రధాన రహదారిపై గుంత అనే శీర్షిక కథనం ప్రచురించింది. స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు తూతూ మంత్రంగా కంకర పోసి గుంతలు పూడ్చారు. మొంతా

2లో

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి-: ఎస్సై రమేష్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ రమేష్ అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సైబర్ నేరాలపై ప్రజలకు, క్రీడాకారులకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అభివృద్ధి




## పీఎం శ్రీ నిధులు
## సమర్థవంతంగా వినియోగించాలి....

-ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

-పీఎం శ్రీ నిధుల వినియోగంపై సమీక్షించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):** పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన 28 పీఎం శ్రీ పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించు కుంటూ, పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పిఎంశ్రీ పాఠశాలలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని,

2లో

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

: ఏన్కూర్ ఎస్సై



2లో

## రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన టౌన్ ఏసీపీ



**రఘునాథపాలెం -సూర్య మేజర్ న్యూస్ :** రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,. CCTNS

2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం 07 నవంబర్ 2025

# పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

## – ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### –పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పోష్ చట్టం–2013, ఫోస్కో చట్టం–2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013, ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు 'పోష్ చట్టం' రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు.పిల్లలు లైంగిక వేధింపులకు గురి కాకుండా రక్షించేందుకు 'పోస్కో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సర్రీన్, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికంటు టీకాలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఏదులాపురం, కైకొండాయిగూడెం గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గాలికంటు టీకా కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 93 పశువులకు వైద్యులు అనంతుల హరీష్ టీకాలు వేశారు. అనంతరం కామంచికలలోని సీమపందుల ఫారంను సందర్శించి, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సహాయ సంచాలకురాలు డాక్టర్ వి. అరుణ, జిల్లా పశు సంవర్ధకశాఖ కార్యాలయ సహాయ సంచాలకురాలు డాక్టర్ రమణి, పశువైద్య సిబ్బంది పాషా, రవి, రామారావు, వినయ్, శ్రీను, సందీప్, రైతులు నాగేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు...

# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన: టౌన్ ఏసీపీ

మొదటిపేజీ తరువాయి

ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు.ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యన అభ్యసించాలని,అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం: ఏన్కూర్ ఎస్సై

**ఖమ్మం సూర్య ప్రతినిధి/ ఏన్కూర్ మేజర్ న్యూస్**

TGRJC రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై అవగాహన కార్యక్రమం...సైబర్ నేరం జరిగిన గంటలోపు1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ–కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు.

# రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన టౌన్ ఏసీపీ

మొదటిపేజీ తరువాయి

అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి -: ఎస్సై రమేష్

మొదటిపేజీ తరువాయి

చెందుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.

# సిపిఐ పోరాట ఫలితంగా ప్యాచ్ రోడ్డు ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

తుఫాన్ సమయంలో కురిసిన వర్షాలకు గుంత నిండి, ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, ఎలక్ట్రికల్ షాప్ యజమాని బబుతారం ఆ గుంతలో డ్రమ్మును ఏర్పాటు చేసి ఎర్రజెండాను ప్రమాద సూచికగా పెట్టారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 30న పత్రికలలో కథనాలు రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో సిపిఐ నాయకులు దండి రంగారావు యువజన సంఘం సభ్యులతో కలిసి అక్టోబర్ 30వ తేదీన కాంక్రీట్ ద్వారా గుంతను స్వయంగా పూడిచారు. గురువారం ఎట్టకేలకు ఆర్ అండ్ బి అధికారులు ప్యాచ్ రోడ్డు వేసి గుంతలను పూడ్చారు. సిపిఐ చేసిన పోరాట ఫలితంతో ప్యాచ్ రోడ్డు ఏర్పాటు కావడంపై వాహనదారులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# పీఎం శ్రీ నిధులు సమర్థవంతంగా వినియోగించాలి....

## ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మొదటిపేజీ తరువాయి

యూత్ ఎకో క్లబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో చదివే పిల్లలకు పరిశ్రమల విజిట్ తీసుకొని వెళ్లాలని, దీనికి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అవసరమైన వాహనాలు రవాణా శాఖ అధికారి సహకారంతో ఏర్పాటు చేయాలని అన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం క్రింద పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్. రామకృష్ణ, మండల విద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -బి ఎస్సై రామారావు




**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని వైరా ఎస్సై రామారావు పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కేజీ సిరిపురంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన సురక్షిత గ్రామ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృత ంగా నిర్వహిస్తున్నామని తెలిపారు .పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుబాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు .

అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 18004198588 లేదా1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఒలంపిక్స్ క్రీడల్లో రాణించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జాయింట్ సెక్రటరీ శారద కోరారు...

## -గురుకుల పాఠశాలల విద్యార్థులు చదువుతోపాటు





**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల 11వ జోనల్ స్థాయి క్రీడలను సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శారద ప్రారంభించారు ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ శారద క్రీడల పతాకాన్ని ఎగరవేసి విద్యార్థులచే గౌరవ వందనాన్ని సేకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని కోరారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ విద్యారాణి జిల్లా కన్వీనర్ కే రాజ్యలక్ష్మి, ప్రిన్సిపల్ సమత,గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ల నుంచి 1200 మంది గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# నవీన్ యాదవ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ

## -నవీన్ యాదవ్‌ను రౌడీ అంటే సహించం

## -వివిధ జిల్లాల యాదవ ప్రతినిధులసమావేశంలో మల్లి బాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం చరిత్రలో రికార్డు స్థాయిలో గెలవబోయే నవీన్ యాదవ్ ను చేతగాని దద్దమ్మ లా బీసీ బిడ్డను రౌడీ అనడం సహించబోమని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. గురువారం నాడు హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధుల సమావేశం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి పుచ్చకాయల వీరభద్రం యాదవ్ లు సమావేశమును ఉద్దేశించి మాట్లాడుతూ నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ గత 40 సంవత్సరాలు నుండి తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి, ఎలాంటి ఆపద వచ్చినా నియోజకవర్గ స్థాయిలో నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న వ్యక్తులు రేపటి ఎన్నికలలో గెలిస్తే మాకు ఉనికి కూడా ఉండదనే భయం తో ప్రతిపక్షాల నాయకులు, ముఖ్యంగా బిఆర్ఎస్ నేతలు అగ్రకుల అహంకారంతో నవీన్ యాదవ్ ను రౌడీగా ముద్ర వేసి దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని ఖండిస్తూ ప్రతిపక్షాలు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల యాదవ జనాభా ఉన్నప్పటికీ ప్రస్తుతం అసెంబ్లీలో ఒక్క యాదవ ఎమ్మెల్యే లేకపోవడం చాలా దురదృష్టమని, నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో డేగల రాజు యాదవ్, రేళ్ళ పద్మ, కసర బోయిన వనజ,అప్కో గజేందర్ యాదవ్, డాక్టర్ నారబో యిన నరేష్ యాదవ్, వేల్పుల చక్రధర్ యాదవ్, చింటూ, ఐలేష్ యాదవ్, గాంధీ, కడారి శివ యాదవ్ కుమార్ చౌదరి యాదవ్ నాగుల శ్రీను యాదవ్, డోకు చంద్రశేఖర్ యాదవ్ మేకల గణేష్ యాదవ్, నిర్మల్ జిల్లా నుండి గజేంద్ర యాదవ్, సిద్దిపేట జిల్లా నుండి రాజు యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# టి యు సి ఐ రాజకీయ తరగతులను జయప్రదం చేయండి

## - టీ యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు నవంబర్ 9వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో వందమందితో నిర్వహించడం జరుగుతుందని, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి అమరపుడి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కార్మిక వర్గ కర్తవ్యాలు అంశాన్నిటి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, “భారత కార్మికోద్యమ చరిత్ర” అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ, “టియుసిఐ నిర్మాణం పని విధానం” అంశాన్ని జిల్లా కార్యదర్శి జి రామయ్య బోధిస్తారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూలమైన నాలుగు లేబర్ కోట్లను పార్లమెంట్లో ఆర్డినెన్స్ గా ఆమోదించడం వలన తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు 10 గంటల పని విధానం అమలు వలన కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తుందని కనుక తక్షణమే పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తీసుకొచ్చిన జీవో నెంబర్ 12న వెంటనే ఉపసంహరించుకోవాలని దీనివలన కార్మికులకు వచ్చే ఇన్సూరెన్స్ ను కోత విధించడం పూర్తిగా నిరాకరించడం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సి హెచ్ వెంకటేష్, బి. మురళికృష్ణ, పి. వెంకటేశ్వరరావు, ఏ. శ్రీనివాస్, సత్యనారాయణ, . సి హెచ్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో హెూమియో వయోమిత్ర హెల్త్ క్యాంప్

## -వైద్య పరీక్షలు జరిపి ఉచిత మందులు పంపిణీ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం నగరం 47 డివిజన్లోని నయాబజార్ కళాశాల గ్రౌండ్లో బుధవారం హెూమియో వయో మిత్ర హెల్త్ క్యాంపు నిర్వహించి రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. నేషనల్ ఆయుష్ మిషన్, డీకే ప్రభుత్వ హెూమియో ఆసుపత్రి హైదరాబాద్ సహకారంతో జిల్లా ఆయుష్ ఇంచార్జ్ డాక్టర్ కె పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును డిప్యూటీ డి ఓ ఎం హెచ్ ఓ డాక్టర్ చందు నాయక్ ప్రారంభించారు. దాదాపు 210 మంది పేషెంట్లకు రోగనిర్ధారణ పరీక్షలు జరిపి అవసరమైన హెూమియో పిల్స్ ను అందజేసి వారి జబ్బులకు సంబంధించిన యోగా శిక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూమియో వైద్య విధానాలపై ఉన్న అపోహలను తొలగించారు. హెూమియోపతి మందులు నిదానంగా పనిచేస్తాయని, ఈ మందులు వాడేటప్పుడు కఠిన పత్యాలు ఉంటాయని, ఈ వైజాగ్ లో ప్రతి జబ్బుకు ఒకే మందు ఇస్తారని రోగులకు ఉన్న అపోహలపై అవగాహన కల్పిస్తూ మందులు ఏ విధంగా వాడాలో వివరించారు. జిల్లావ్యాప్తంగా 25 హెూమియో ప్రభుత్వ ఆసుపత్రులలో హెూమియో మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. హెూమియో






మందులు రోగనిరోధక శక్తిని పెంచి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా జబ్బును నయం చేసేందుకు బాగా పని చేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల వనభోజనాలు

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

విశ్వకర్మ, ఉద్యోగుల అభివృద్ధి సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రొఫెషనల్, వివిధ వృత్తుల విశ్వకర్మలు అందరికీ ఈనెల తొమ్మిదో తారీఖున వన సమరాధన మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెన్నోజు పుల్లయ్య, జయంతి శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వన సమారాధన జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుందని ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా వారి ఎత్తున వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఖమ్మం గొల్లగూడెం సమీపంలోని చెరుకూరి మామిడి తోటలో ఉదయం 9



గంటల నుండి ప్రారంభమయ్యే కార్యక్ర మాలు సాయంత్రం 4 గంటల వరకు ఉంటా యని ఇందులో భాగంగా విశ్వకర్మ పతకా విష్కరణ, వన దేవత పూజా కార్యక్రమాలు, ప్రవచనాలు, మహిళలు, పిల్లలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విశ్వబ్రాహ్మణ కులస్తులకు వివాహ పరిచయ రిజిస్ట్రేషన్ తదితర కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమాలతో పాటు విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వనభోజన కార్యక్రమాలలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్వబ్రాహ్మణ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఇంటింటికి శతాబ్ది సంబర పిలుపు

## -డిసెంబర్ నుంచి సభలు, సెమినార్లు

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న జరిగే ప్రదర్శన, బహిరంగ సభకార్యక్రమాల సమాచారాన్ని ఇంటింటికి అందించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ప్రచారాన్ని ఒక ఉద్యమంలా నిర్వహించాలని యావన్మంది పార్టీ సభ్యులు, సానుభూతి పరులను ప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో లో మహ్మద్ సలాం -అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్రను, పోరాటాలను ప్రజల పక్షాన సాధించిన -విజయాలను నేటి తరానికి తెలియజేసేందుకు గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా జరిగే ప్రచార కార్యక్రమాల ద్వారా -వివరించాలన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలోఎంతో మంది త్యాగాలు చేసిన మహనీయులు ఉన్నారని త్యాగచరితను సైతం తెలియజేయాలన్నారు. భారతదేశంలోనే బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కలిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శతాబ్ది ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో జరగనుందన్నారు. వామపక్ష ఉద్యమ కేంద్రంగా పోరాటాల పురిటిగడ్డగా భాసిల్లిన ఖమ్మం




స్వాతంత్ర్యానికి -ముందు ఆ తర్వాత సువర్ణక్షర లిఖిత తెలంగాణ పోరాటంలోనూ కీలక భూమిక పోషించిందన్నారు. ఈ గడ్డపై నుంచి ప్రజా సమస్యల -పరిష్కారం కోసం ఎందరో పోరాడి ఉద్యమాన్ని మరి ంత బలోపేతం చేశారని ఆయన తెలిపారు. ఉద్యమ చరితకు అను గుణంగా డిసెంబర్ మొదటి వారం నుంచి సభలు, సమావేశాలు, సెమి నార్లు ఏర్పాటు చేయనున్నట్లు హేమంతరావు తెలిపారు. రచయితలచే కవి సమ్మేళనం -నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి వందలాది మంది యువతీ, యువకులకు త్వరలో జనసేవాదళ్ శిక్షణ -ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

ఖమ్మం నగరం సహా జిల్లాలోని అన్ని మండలాల్లో బృందాలుగా ఏర్పడి ఇంటింటికి శతాబ్ది ఉత్సవ సందేశాన్ని అందజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాల నివేదికను దండి సురేష్ ప్రవేశపెట్టారు.

# పెళ్లిరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





శనిగరపు వెంకటేష్ - నవీన ల పెళ్లిరోజు సందర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి వెంకటేష్ నవీన లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకో వాలని నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

# రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ చేతి సంచులు పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్లాస్టిక్ రహిత సమాజంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఇందిరమ్మ చేతి సంచులను పంపిణీ చేశారు. మండలం లోని కోనాయిగూడెం లో ప్రభుత్వ చౌకదుకాణం డీలర్ వడ్డె సుబ్బారావు చేతుల మీదుగా గురువారం కార్డుదారులకు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణం పరిరక్షణ లో భాగంగా ప్రభుత్వం ప్లాస్టిక్ రహిత సంచులను అందిస్తున్నట్లు తెలిపారు. చేతి సంచులను కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం ను పూర్తిగా తగ్గించుకోవాలని సూచించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్. ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు తిగుళ్ల భాస్కర్, గ్రామ దీపిక కొమ్మినేని పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన కామేపల్లి మండలం ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సోదరుడి కుమారుడు గింజల వంశీ రెడ్డి వివాహ వేడుక సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొని అనంతరం నవ వరుడుని అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చెసినా కామేపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ పి శ్రీకాంత్ గౌడ్ మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి మాజీ ఎంపీపీ మాలోతు సరిరాం నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు ముక్తి సాంబశివరావు నల్లమోతు వెంకట నరసయ్య నాయకులు నాగండ్ల వెంకటేశ్వరరావు మల్లెల వసంతరావు వల్లభనేని అశోక్ డి నాగయ్య పాల్గొన్నారు.

## కొమ్మినేపల్లి జిపిని ఆకస్మికంగాతనిఖీ చేసిన డి ఎల్ పి ఓ రాంబాబు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కొమ్మినేపల్లి గ్రామపంచాయతీలో రికార్డులు తనిఖీ చేసి రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సెక్రటరీలు ప్రజలకు జవాబు దారితనంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలనిఅన్నారు. కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ రాంబాబు రికార్డుల నిర్వహణపై తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం కొమ్మినేపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలో పారిశుధ్య జరుగుతున్న తీరును పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని. ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల ఎంపీడీవో జి రవీందర్. పంచాయతీ కార్యదర్శి జి శంకర్. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

**- కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్,**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా 'ఉచితం' లేదా 'ఉత్తమ ఆఫర్లు' వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాల ని కామేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు, పొనేకల్ హై స్కూల్ స్టూడెంట్స్ కి సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు ప్రతిరోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు. "మేము సీబీఐ లేదా పోలీసులము మాట్లాడుతున్నాం" అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల డీపీ పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించిన

### అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గుర్తు తెలియని 50 సంవత్సరాల మగ వ్యక్తి ఖమ్మం మూడవ పట్టణ పోలీస్ పరిధిలోని ఎఫ్ సిఐ రోడ్ బైపాస్ లో రోడ్ మీద పడి చనిపోయి ఉన్నాడు. ఈ మృతదేహాన్ని త్రీ టౌన్ పోలీసుల సమక్షంలో ప్రజల సమక్షంలో పోలీసుల సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో భద్రపరచడం జరిగినది మృతదేహాన్ని గుర్తించినట్లయితే ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రోడ్లు ఊడుస్తూ బిక్షాటన

**-చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన**

**-విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని పాత బస్టాండ్ కమలా మెడికల్ వద్ద రోడ్లు ఊడుస్తూ బిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఒకపక్క రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పూర్తిగా కళాశాలలు బంద్ చేసి నాలుగు రోజులు గడుస్తూ ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టుగా స్పందించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తుందని ఈ రాష్ట్రంలో ప్రవేట్ కళాశాలలో చదివే 15 లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఈ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎటువంటి చిత్తశుద్ధి ఉందో తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు. రెండున్నర సంవత్సరాల నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కానీ మంత్రులు గానీ ఎమ్మెల్యేలు కానీ మీకు వచ్చే జీతభత్యాలు ఇతర అలవెన్సు తీసుకోకుండానే పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి విద్యార్థుల్ని విద్య దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ పథకాల పేరుతో కమిషన్లు వచ్చేటువంటి పనులే చేస్తుంది తప్ప విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని జూబ్లీహిల్స్ ఎన్నికల పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఈ రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు సైతం అదే నియోజకవర్గంలో ప్రచారానికి ఉపయోగించుకుంటూ వారి అధికార దాహాన్ని పదవులు కాపాడుకునే ప్రయత్నం చేస్తుంది తప్ప విద్యార్థుల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఇవ్వాల్సినటువంటి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను పెద్ద సంఖ్యలో కూడగట్టి రేవంత్ రెడ్డి ఇంటిని సైతం మ ముట్టడించడానికి వెనకాడ బొమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు త్రినాథ్ రాజు ఉపాధ్యక్షులు లోకేష్. భరత్ సింధు సాత్విక త్రివేణి శ్రావ్య నందిని సింధుజ ధరణి త్రివేణి కావ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఎజెండా...ఒకే డిమాండ్

**-సంఘాలన్నీ "ఏకమవుదాం.. పోరాడుదాం."**

**- ఓట్లు,సీట్ల కోసం పుట్టింది కాదు రైతు సంఘం**

**-రైతు సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యం**

**-రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని,జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ వారసత్వమైన రైతు సంఘం ఓట్ల కోసం,సీట్ల కోసమో ఏర్పడింది కాదని,పకృతి వైపరీత్యాలతో,పాలకుల నిర్ణయాలతో తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న రైతన్నల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగేది రైతు సంఘం అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో గురువారం రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన సత్తుపల్లి డివిజన్ మహాసభ జరిగింది.ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ తో పాటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన మాదినేని రమేష్,బొంతు రాంబాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసింగించారు. ముందుగా రాష్ట్ర అధ్యక్షులు ముందుగా రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని మాట్లాడుతూ 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో 60 శాతం పైగా వ్యవసాయం మీద ఆధారపడిన దేశంలో 50 లక్షల కోట్లు దాటిన బడ్జెట్లో మూడు లక్షల 71వేల కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించిందని అన్నారు. ఒకవైపు రైతులకు పెట్టుబడి పెరుగుతుంటే,కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కోత విధిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రేడ్ వన్ పత్తికి ప్రభుత్వం 8110 కేటాయించిన 6600 కంటే ఎక్కువ అమ్మిన రైతు నేటి వరకు లేదని,తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల భేళ్ళ పత్తి ఉత్పత్తి చేస్తే ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిసిఐ ద్వారా 15వేల భేళ్ళు మాత్రమే కొనుగోలు చేసిందని తెలియజేశారు.కేంద్రంలోని మోడీ



ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలకు తల్లోగ్గి భారతీయ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాడని ఆయన విమర్శించాడు .అనంతరం బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో రైతంగం తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటుందని,రైతుల హక్కుల కాపాడుకోవడం కోసం,గిట్టుబాటు ధర సాధించడం కోసం ఒకే ఎజెండ, ఒకే డిమాండ్ తో సంఘాలన్నీ ఏకం అవ్వాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.ఓట్ల కోసం,సీట్ల కోసం ఏర్పడిన సంఘం కాదని, భూస్వామ్య వ్యవస్థని బద్దలు కొట్టడానికి,వడ్డీ వ్యాపారాన్ని రూపుమాపటానికి,రైతులకు గిట్టిపాటు ధర సాధించడం కోసం, కౌలు రైతులకు భూమి మీద హక్కులు సాధించేందుకు పోరాడటానికి తమతో కలిసి రమ్మని హైదరాబాదులో జరిగిన కిసాన్ సభలో పిలుపునిచ్చిందని, ఆ పిలుపుతోనే 1946-51 దాకా తెలంగాణ సాయుధ పోరాటం జరిపిన చరిత్ర వారసులమని ఆయన గుర్తు చేశారు. 1952లో జరిగిన మొట్టమొదటి సాధారణ ఎన్నికలలో మోతిలాల్ నెహ్రూ కుమారుడు జవహర్లాల్ నెహ్రూ కంటే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పోరాడి నిలిచిన రావి నారాయణ రెడ్డికి నాలుగున్నర లక్షల పైచిలుకు ఓట్లు అధికంగా లభించాయని ఆయన గుర్తు చేశారు.చిత్తశుద్ధితో పోరాటం చేస్తే ఫలితం తప్పకుండా వస్తుందన్నారు.మనది ఓట్ల కోసం పుట్టిన సంఘం కాదని,వ్యవస్థ మార్పు కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం అమరులు చూపిన బాటలో నడిచే సంఘం రైతు సంఘం బొంతు రాంబాబు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు తాత భాస్కరరావు,శీలం సత్యనారాయణ రెడ్డి,పకీరమ్మ, అయినాల రామలింగేశ్వర రావు, రావుల రాజబాబు,పులి కృష్ణయ్య, వెంకట నరసయ్య,చల్ల నాగేశ్వరరావు,కట్టా దర్గయ్య, పామర్తి సత్యం,రామిరెడ్డి రైతు సంఘ నాయకులు,రైతులు ఉన్నారు.

# ప్రతిఘటన ఉద్యమంలో అమరులైన అన్నల ఆశయాలను కొనసాగిద్దాం

**– న్యూ డెమోక్రసీ.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి డివిజన్ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల భాగంగా బస్టాండ్ సెంటర్లో అమరవీరుల సభ డివిజన్ నాయకులు కుంజా కృష్ణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్ కే ఉమర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కామ్రేడ్ ఏనుగు అప్పయ్య రుద్రాక్ష పల్లి గ్రామంలో పుట్టిన బత్తుల వెంకటేశ్వరరావు ఈ ప్రాంతంలో తిరిగిన ఎందరో విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాన్ని ప్రజల కోసం అర్పించారని వారి ఆశయ సాధన కోసం ఈరోజు కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న నమ్మాల కేశవరావు రామచంద్రారెడ్డి ఇంకా ఎందరో విప్లవకారులు అసువులు బశారు అని తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు చంద్రపుల్లారెడ్డి కోట్ల రామ నరసయ్య మధుర్ దేవలపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి గొల్ల వెంకయ్య పూనం లింగన్న ఎల్లన్నపల్లి అమరవీరులు విప్లవద్యంలో ప్రజల కోసం పోరాడి వారి నిండు ప్రాణాలను బలి తీసుకున్నారని రాజ్య హింసలో బలి అయిన అమరవీరులందరికీ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ సత్తుపల్లి డివిజన్ కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుందని వారి ఆశయ సాధన కోసం ప్రజలు పోరాడాలని భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం జరుగుతున్న ఉద్యమాలలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అప్పుడే ప్రజలకు అమరవీరులకు నిజమైన నివాళులని వారి ఆశయ సాధన వెలుగులో ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడిమాక్రసి డివిజన్ నాయకులు మారుతి రాఘవులు పి వై ఎల్ నాయకులు తేజావత్తు భీముడు లక్ష్మి రమణ పద్మ రమాదేవి వాసం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థి



**సూర్య మేజర్ ప్రతినిధి**

చదువులలోనే కాదు ఆటల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తా చాటారు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు. ఇటీవల సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఖమ్మం జిల్లా క్రీడల పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య ఒలంపియాడ్ విద్యార్థి అండర్ 17 బాలుర విభాగం కబాడీలో సోను ఈనెల నవంబర్ 8న గార్ల బయ్యారంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లె%శీ%పాటి శ్రీధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుంటారని రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థులు నిలవడం ఆనందదాయకమని, ఎప్పటికైనా శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డీ. జీ. యం. చేతన్ మాధుర్ , ప్రిన్సిపల్స్ టి.ఎల్.ఎన్. శర్మ, అర్జున్, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి టీమ్స్ కె.వి.ఆర్ ఐ.పీ.ఎల్. ఇన్చార్జ్ లు సత్యనారాయణ, హరినాథ్ రెడ్డి, పి.ఈ.టిలు పాల్గొన్నారు.

# హెచ్.ఆర్.జేన్ని మార్క్ మొదటి జన్మదిన వేడుక

**-ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులకు శాలువా కప్పి సన్మానించిన**

**-మందుల రవి - హేమలత కుటుంబం**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కోనాయి గూడెం గ్రామంలో (అనంత నగర్) మందుల రవి - హేమలత వృద్ధుల కుమార్తె హెచ్ఆర్ జేన్ని మార్కు మొదటి జన్మదిన వేడుక సందర్భంగా ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులను గౌరవించి శాలువ కప్పి ఘనంగా సన్మానించిన రవి కుటుంబం. ఈ సందర్భంగా మందుల రవి మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఎస్సీ వర్గీకరణ ఫలాలు 59 కులాలకు అందించిన అధినేత మంద కృష్ణ మాదిగ అనుచరులైన నాయకులకు సీనియర్ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ,పగికత్తుల ఈదయ్య మాదిగ సమక్షంలో శాలువా కప్పి నా కుమార్తె పుట్టినరోజు సన్మానించడం ఆనందంగా ఉందా అన్నారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించిన మందుల రవి కుటుంబాన్ని అభినందించిన ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ. ఈ కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు, రక్తసంబంధీకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు అందించే సేవలు ఫలితంగానే సమాజం అభివృద్ధి

**-ప్రెస్ క్లబ్ సభ్యత నమోదు కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి- వినోద్**



**మధిర సూర్య మేజర్ న్యూస్:**

మధిర మండల కేంద్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందడుగు పడింది. మధిర మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి,చేకూరి వినోద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్నో ఏండ్లుగా ఇబ్బందులకు గురవుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధిర మండల ప్రెస్ క్లబ్ లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరూ క్రమశిక్షణతో జర్నలిజాన్ని కొనసాగించాలని అన్నారు. జర్నలిస్టులు అందించే సేవలు ఫలితంగానే సమాజం అభివృద్ధి జరిగిద్ది అన్నది గుర్తుంచుకోవాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రెస్ క్లబ్ సభ్యులు ఐక్యతతో హక్కుల కోసం పోరాడి సాధించుకుందామని అన్నారు. మధిర అభిరామ్ టవర్ లో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం సీనియర్ జర్నలిస్టు క్లబ్ గౌరవాధ్యక్షులు మక్కెన నాగేశ్వరావుకి సభ్యత్వం అందించారు. అలాగే పలువురు సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పల్లపోతు ప్రసాద్,బిక్కి లక్ష్మణ్,వేములకొండ రాము,దుబాసి రాజేష్,వేముల నవీన్ కుమార్,చల్లా శ్రీనివాసరెడ్డి, కటికల శ్యామ్,కోట వెంకట్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి హుండీ ఆదాయం 38 లక్షల45 వేలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

తెలంగాణ తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీల లెక్కింపును గురువారం నిర్వహించారు. హుండీల లెక్కింపు ద్వారా స్వామివారికి 38 లక్షల 45వేల 670 రూపాయలు వచ్చినట్లు ఆలయ నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు తెలిపారు. 133 రోజులకు గాను కానుకుల ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా దేవాదాయ పరిశీలకులు వెంకటేశ్వర్లు హుండీల లెక్కింపును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్,ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు,మధిర శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామిఆలయంలో శ్రీద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలోకోటి దీపోత్సవం

**-బాబా మందిరంలో భవాని శంకర్ స్వామి వారికి అభిషేకాలు**





**వైరా సూర్య ఆర్సి :-**

వైరాలోని కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో కోటి దీపోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు శ్రీ షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు బుధవారం రోజున కార్తీక పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయి మందిరం నందు శ్రీ బ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర స్వామివారికి అభిషేకములు కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం ఏడు గంటలకు మందిరంలో జ్వాలా తోరణం పల్లకి సేవ జ్యోతిర్లింగార్చన కోటి దీపోత్సవం జరిపించారు. జ్వాలాతోరణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

# 13 అడుగుల కొండచిలువ హతం



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని చిరునోముల గ్రామంలో గురువారం13 అడుగుల కొండచిలువను హతమార్చారు. వివరాల్లోకెళ్తే...గ్రామానికి చెందిన ఆకుల సాంబశివరావు తన స్థలంలో గడ్డి కోస్తుండగా కొండచిలువ కంటపడింది. భయంతో కేకలు వేయడంతో ప్రజలు అక్కడికి చేరుకున్నారు. కొండచిలువను గుర్తించి హతమార్చారు. ప్రజల తండోపతండాలుగా వచ్చి ఈ భారీ కొండచిలువను చూశారు.

# రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు..



**– ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి**

**-సుబ్లేడు, కాకరవాయిలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు, కాకరవాయి గ్రామాలలో సన్న రకం వరి కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీరోలు సహకార సంఘం అధ్యక్షులు రామసహాయం నరేష్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి సీతారామ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలని అన్నారు. ధాన్యాన్ని ఐకేపీ, సొసైటీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. అలాగే రైతులు తమ ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా ఉండాలన్నారు. తూకం వేసిన వెంటనే రైతుల తమ బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సెంటర్ ఇన్‌చార్జ్‌కు అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లూథర్ విల్సన్, వ్యవసాయ విస్తరణ(సలహాల) అధికారి (AEO) బాలకృష్ణ, బీరోలు సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పావురాల వెంకటేశ్వర్లు, సంఘం సిబ్బంది శ్రీధర్, నాగయ్య, గ్రామ భూసంస్కరణ అధికారి లక్ష్మణ్, కాంగ్రెస్ యువజన నాయకులు సుమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటనారాయణ, మందడి రవికాంత్ రెడ్డి, గుండాల లింగయ్య, పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వాలీబాల్ పోటీల ఎంపిక




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల స్థాయి వాలీబాల్ సెలక్షన్స్ అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ పాఠశాల ఇన్చార్జి వివి రామారావు పాల్గొన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బండి రాము పర్యవేక్షణలో ఈ క్రీడా ఎంపికలను నిర్వహించారు. జడ్.పి.హెచ్.ఎస్ లంకపల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కోండ్రుపాడు జడ్పీహెచ్ఎస్ తాళ్లపెంట జడ్పీహెచ్ఎస్ లింగగూడెం టీజీ మోడల్ స్కూల్ అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు సెలక్షన్స్ లో 30 మంది బాలికలు, 40 మంది బాలురు హాజరైయ్యారు. ఎంపికైన విద్యార్థులు 12 ,13 తారీకులలో మధిరలో నిర్వహించు పాఠశాలల జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి వ్యాయామ ఉపాధ్యాయులు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అనంతలక్ష్మి, ఫిసికల్ డైరెక్టర్ రవీంద్ర బాబు, పిఈటి అచ్యుత్, పి ఈ టి నరసింహారావు పాల్గొన్నారు.

## దీపాల వెలుగులో... 'స్వామి' నామస్మరణతో పులకించిన రామన్నపేట

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





భక్తి పారవశ్యం... దీపాల వెలుగులు... తాళాల మ్రోగింపుల మధ్య రామన్నపేట గురువారం రాత్రి ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. అయ్యప్ప మాల ధారులు నిర్వహించిన నగర సంకీర్తన కాలనీ వీధుల్లో ఓ నిశ్శబ్ద భక్తి ప్రవాహాన్ని సృష్టించింది. ప్రతి అడుగు అయ్యప్ప స్వామి జ్ఞాపకంతో నిండిపోగా, గురుస్వామి గొలుసుల తిరుమలరావు ముందుండి ఈ నగర సంకీర్తనకు నాయకత్వం వహించారు. భక్తులంతా "స్వామియే శరణం అయ్యప్ప" అన్న నినాదాన్ని జపిస్తూ ముందుకు సాగారు. నగర సంకీర్తన సాగినంత మేర రామన్నపేట, కాలనీవాసులు ఎంతో భక్తితో హారతులు ఇచ్చి స్వామి నామాన్ని జపించారు. బండి మనోజ్ ఆధ్వర్యంలో స్వాములకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తాడబోయిన రాంబాబు, బరిగల శేఖర్, చింతకాయల అంజయ్య , బండి మనోజ్, బార్ అనిల్, కట్ల నరసింహారావు గురు స్వాములు సహా పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అయ్యప్ప స్వామి భక్తుడు మాలధారణ స్వీకరించిన భక్తులకు నిత్య అన్నదానం చేపట్టారు.నేలకొండపల్లి కి చెందిన చికెన్ సెంటర్ వ్యాపారి భూక్యా ఉపేందర్ నాయక్ అనే అయ్యప్ప భక్తుడు అయ్యప్ప స్వామి పై ఉన్న భక్తి భావం తో మాల వేసుకున్న భక్తులకు 41 రోజుల పాటు నిత్య అన్నదానం చేపట్టారు.ప్రతీ రోజు దాదాపు 300 మంది భక్తులకు నిత్య అన్నదానం చేస్తున్నారు.ఈ సందర్భంగా అన్నదాత భూక్యా ఉపేందర్ మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి వలన తనకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు.అందుకే ఉడతా భక్తి సహాయంగా తాను అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.తనకు అన్నదానం చేసేందుకు స్థలం షెల్టర్ ఇచ్చిన మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఫ్లవర్ మర్చంట్ యూనియన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




పేదింటి పూల వ్యాపారి కూతురు పెళ్లికి ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కమిటీ సభ్యులు ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులు అందించారు. కమిటీ సభ్యులు డి.శ్రీనివాస్ నాయక్ (లేటు) డి.మంగమ్మ కూమార్తె పెళ్ళి జరగనున్న సందర్భంగా రూ.15000/-ల రూపాయలు నగదు , అరక్వింటా బియ్యం నిత్యావసర వస్తువులు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. గత 40 సంవత్సరాల నుండి కమాన్ బజార్ రావి చెట్టు దగ్గర పూల వ్యాపారం చేస్తున్న డి. శ్రీనివాస్ నాయక్ (లేటు) డి. మంగమ్మ నిరుపేద కుటుంబం పూల వ్యాపారంతో జీవనం కొనస్తున్నారని వారి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించామని ఈవిధమైన సాయ సహకారాలు ఖమ్మం నగరంలో పూలవ్యాపారం చేస్తున్న వారికి అనేక విధాలుగా అందిస్తూ ఖమ్మం ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కోశాధికారి షేక్ షాబాజ్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఆర్.వెంకన్న, కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్, ఇంచార్జ్ షేక్ ఇస్మాయిల్, సిపిఐ నాయకులు దుంగ్రోతు. శేఖర్ నాయక్, షేక్. లాల్ బి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి

### – ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను ఇతను విడుదల చేయాలని విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కార్యదర్శి భూక్య బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థుల తో కలిసి పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర హైస్కూల్ వద్ద పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేసారు.

# రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ జట్టులో ఎంపిక కాబడి విజయం

## -సాధించిన భద్రాచలానికి చెందిన పాండవుల గమన్ సత్య



ఖమ్మం (సూర్య బ్యూరో): ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి, రాష్ట్ర స్థాయి అండర్ 14 ఫుట్ బాల్ జట్టుకు భద్రాచలం కు చెందిన స్వర్గీయ పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు పాండవుల గమన్ సత్య ఎంపిక కాబడి, వికారాబాద్ లో జరిగిన SGF రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరుపున పాల్గొని విశేష ప్రతిభా పాటవాలు కనబరిచి విజయం సాధించి తృతీయ స్థానంలో నిలిచి భద్రాచలానికి గర్వకారణమయ్యాడు. గమన్ సత్య భద్రాచల వాసులకు సుపరిచితులయిన పాండవుల పెరుమాళ్ళు మాస్టర్ మనవడు.. పాండవుల మాధవరావు, విజయలక్ష్మి దంపతుల కుమారుడు. ఈ క్రీడా పోటీల్లో జిల్లాలోని 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక





శిబిరంలో క్రీడాకారుడు గమన్ సత్య అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి ఎంపిక కావడం విశేషం. 400 మంది క్రీడాకారులలో 18 మందిని ఫైనల్ జట్టుకు ఎంపిక చేశారు. ఈ 18 మంది జాబితాలో భద్రాచల ప్రాంతవాసులైన ఇద్దరిలో ఒకడు పాండవుల గమన్ ఎంపికవ్వడం విశేషం.

# రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు..

**-ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి**

**-సుబ్లేడు, కాకరవాయిలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు, కాకరవాయి గ్రామాలలో సన్న రకం వరి కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీరోలు సహకార సంఘం అధ్యక్షులు రామసహాయం నరేష్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి సీతారామ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలని అన్నారు. ధాన్యాన్ని ఐకేపీ, సొసైటీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. అలాగే రైతులు తమ ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా ఉండాలన్నారు. తూకం వేసిన వెంటనే రైతుల తమ బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సెంటర్ ఇన్‌చార్జ్‌కు అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ కాగానే 24



గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఏ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లూథర్ విల్సన్, వ్యవసాయ విస్తరణ(సలహాల) అధికారి (%రూజూ%) బాలకృష్ణ, బీరోలు సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పావురాల వెంకటేశ్వర్లు, సంఘం సిబ్బంది శ్రీధర్, నాగయ్య, గ్రామ భూసంస్కరణ అధికారి లక్ష్మణ్, కాంగ్రెస్ యువజన నాయకులు సుమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటనారాయణ, మండడి రవికాంత్ రెడ్డి, గుండాల లింగయ్య, పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా

## -కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్..**

మండలంలోని అగ్రహారం, నేలపట్ల, గట్టుసింగారం, మల్లేపల్లి, పెరిక సింగారం, రాజుపేట, రాజుపేట బజార్, ఈశ్వర మాదారం, నాయకన్ గూడెం, పాలేరు, కూసుమంచి, ధర్మ తండా, కేశవాపురం, చేగొమ్మ, పోచారం, నరసింహ గూడెం, కృష్ణాపురం, బోడియ తండా ,గైగొల్లపల్లి లాల్ సింగ్ తండా, చౌటపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు తెలంగాణ రాష్ట్రమంత్రివర్యులుపొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి మరణించిన 21 కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , నేలకొండపల్లి సి డి స చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్, నాయకులు జూకూరి గోపాలరావు, రామ సహాయం వెంకట్ రెడ్డి, మాదాసు ఉపేందర్, కంచర్ల పవన్ రెడ్డి, ఎడవెల్లి రామ్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, ఉపేందర్ రామారావు, శోభన్, అంజిరెడ్డి, సుధీర్ రెడ్డి భీష్మాచారి, వీరన్న, లెలిన్, సురేష్, ముదిరెడ్డి కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, దేగల మన్సూర్, వెంకన్న, వీరు, నరేష్, కోటేశ్వరరావు, కందుల రవి, నందిపాటి ఉపేందర్, పెద్దిరెడ్డి, చట్ల సత్యనారాయణ, చాట్ల పరశురాం,వీరారెడ్డి, భారీ వీరభద్రం, కొండ మైపాల్, జనార్ధన్ గౌడ్, విష్ణు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

## : తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల తిరుమలాయపాలెం మండల పరిధిలోని మాదిరిపురం క్రాస్ రోడ్ లోని ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో విద్యార్థులకు యువత కోసం ప్రత్యేక సైబర్ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు పాల్గొని సైబర్ భద్రతపై ప్రశ్నలు అడిగి అవగాహన పొందారు పోలీసులు సైబర్ నేరాలు కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అనిత , పుల్లయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రేవంత్ సర్కార్

## - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



బీజెపి సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ అధ్యక్షతన సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు హాజరై, ఆయన మాట్లాడుతూ వేలకోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలకు బకాయిలు పడటం జరిగిందని, గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని విమర్శించారు. దీనివలన విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాలల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాలేజీ యాజమాన్యాలు అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని దానివల్ల అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులు కళాశాలకు టీసీలు ఇవ్వమని వెళ్ళినప్పుడు కళాశాల యాజమాన్యాలు ఫీజులు కట్టాలని అడుగుతున్నాయని విద్యార్థులు దిక్కులేని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారన్నారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వయాన డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిధులు విడుదల చేస్తానని వాగ్దానం చేశారని కానీ ఆయన మాట తప్పారన్నారు.నిధులు విడుదల చేయకుండా తత్సారం చేయటం జరుగుతుందని అన్నారు. కాబట్టి తక్షణమే ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు మంజూరు చేసి విద్యావ్యవస్థను కాపాడాలన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ విద్యార్థులు , అధ్యాపకులు , కళాశాల యాజమాన్యాల తరపున పోరాడుతుందన్నారు. విద్యార్థుల జీవితాలను ఆగం చేయొద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు చీకటి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.